




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 31 మే 2025 - పేజీలు 8




3 లో

# టీడీపీలో... కోవర్టులున్నారా..?

తెలుగుదేశం పార్టీలో కోర్టులు ఉన్నారా? ఇది నిజమా? ఎవరా కోవర్టులు? కోవర్టులే ఉంటే పార్టీ అధినేతలు ఎందుకు ఉదాసీనంగా ఉన్నారు? ఈ మాట సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నోటి నుండే వచ్చింది.. మరి కోవర్టులు ఉంటే పార్టీ ఉనికికే ప్రమాదం కదా? ఆ కోర్టులు పార్టీలో ఉంటే బలమైన వారా? బలహీనులా? ఉన్నారని పార్టీ అధినేతకే తెలిసినప్పుడు వాళ్లను ఎందుకు బయటకు పంపడం లేదు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు తెదేపా నుంచి రావాల్సి ఉంది. పార్టీలో కోవర్టులు ఉన్నారు అనే మాట ఆషామాషీ కాదు.. ఈ కోవర్టులు ఎవరో అధిష్టానం గుర్తించిందా? హెచ్చరిస్తే ఏదోలా బయటికి పోతారని భావించిందా? ఈ ప్రశ్నలు అన్నింటిని తరచి తరచి విశ్లేషించి లోతైన అధ్యయనం చేయకపోతే తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ కోవర్టులు ముదిరి వచ్చే ఎన్నికల నాటికి చాప కింద నీరులా విస్తరించి పార్టీ ఉనికికి ప్రమాదకారులుగా మారతారని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయితే బాబు వ్యాఖ్యలను తెదేపా శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి కూడా. ఇటీవల కొన్ని ప్రాంతాల నుండి పార్టీలో చేరిన వైకాపా నాయకులే కోవర్టులనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెదేపా లోకల్ పార్టీ నేతలు ఈ విషయాన్ని చెప్పినా అధిష్టాన వర్గం మౌనంగా ఉండి వైకాపా నేతలను తెదేపాలోకి ఈ చేర్చుకుంటే వైకాపా అధినేత జగన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయవచ్చు అనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ కరుడుగట్టిన నేత. ఆయన ఆత్మస్థైర్యం దెబ్బతినదనే విషయాన్ని తెదేపా నేతలు గ్రహించాలి. కోవర్టులు ఉన్నారని భావిస్తే వారిని గుర్తించి ఇప్పుడే సాగనంపితే తెదేపాకు ఎంతో శ్రేయస్కారంగా ఉంటుంది. కోవర్టులు ఉన్నారని మహానాడు వేదిక సాక్షిగా ప్రస్తావించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వాళ్లను ఎందుకు గుర్తించలేకపోతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చే తరువాత అనేకమంది వైకాపా కార్పొరేటర్, నాయకులు తెదేపాలోకి చేర్చుకున్నారు. కొంతమందికి లోకల్ తెదేపా నేతలను కాదని వైకాపా నుంచి వచ్చిన వారికి చిన్న చితక పదవులను కూడా పందేరం చేశారనే విమర్శలు బలంగా వదిన వస్తున్నాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో ఉన్న తెదేపా ఇలానే వైకాపా నుంచి వచ్చిన ఎమ్మెల్యేలను తమ.పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు కూడా ఇచ్చి చేతులు కాల్చుకొని 2019 ఎన్నికల్లో బోల్తా కొట్టిన విషయాన్ని కూడా గుర్తిస్తే మంచిదని కొంతమంది సీనియర్ నేతలు సూచిస్తున్నారు ..

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్యబ్యూరో

- వైసీపీ నుంచి వచ్చిన వారేనా..
- తెలిసి కూడా ఎందుకు మిన్న కున్నారు.!
- పార్టీ అధినేత నోట ఈ మాట రావడం తెదేపా శ్రేణుల్లో విస్మయం
- కోవర్టులు ఉన్నారని తెలిసినప్పుడు ఎందుకు ఉదాసీనం
- 2019లో మాదిరి మళ్లీ లోకల్ నేతల మాటలు పట్టించుకోను అధిష్టానం
- వైసిపి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటే మన ఉలికే ప్రమాదం అంటున్న తెదేపా మేటర్



## కన్జర్వేషన్ రిజర్వుగా ఉప్పలపాడు పక్షుల కేంద్రం నోటిపైకి ఆదేశం

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వెల్లడి
- చిత్తడి నేలగా సిరిపురం మంచినీటి చెరువు గుర్తింపు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలోని ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా, సిరిపురం లోని మంచినీటి చెరువును చిత్తడి నేలగా నోటిఫై చేస్తూ నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ప్రతిపాదన సిద్ధం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అటవీశాఖ అధికారులనుఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా చిత్తడి నేలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఎజెండాకు సంబంధించి పెదకాకాని మండలం ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని వన్యప్రాణి

మిగతా 3వ పేజీలో

## యోగాతో ఆరోగ్య, ఆత్మశుద్ధి

- 2 నుంచి ఎమ్మెల్యే కార్యాలయంలో ఉచిత యోగా తరగతులు
- యోగాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగమవుదాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

యోగాతో ఆరోగ్యంతోపాటు హృదయ శుద్ధి కలుగుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యులు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. యోగా

మిగతా 3వ పేజీలో



## వాగు దాటేలోగా ప్రసవించిన మహిళ కుటుంబాన్ని త్వరలో పరామర్శిస్తా

**మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోతంగి పంచాయితీ కోసంగి గ్రామానికి చెందిన వంతాల లక్ష్మీకి పురిటి నొప్పులు వస్తున్నాయని తెలిసి ఆంబులెన్స్ కి సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు అయితే అంబులెన్స్ ఆ ప్రాంతానికి చేరుకోలేకపోవడంతో ఆ గర్భిణిని వాగు దాటించే తరుణంలో కాన్పు కావడం విని కలత చెందాను. ఆ తల్లి బిడ్డ వివరాలు తీసుకొని త్వరలోనే ఆ కుటుంబాన్ని పరామర్శిస్తాను. గిరిపుత్రులకు రోడ్డు సౌకర్యాలు, సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఢోలీలో ఆసుపత్రికి తీసుకువెళుతుంటే మార్గమధ్యలోనే మరణిస్తున్న సంఘటనలు, కాన్పులు అవుతున్న ఘటనలు అనేకమైనవి చూశాం. ఇటువంటి ఘటనలు మరో సారి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉంది. అణ్యంపుణ్యం ఎరుగని అడవి బిడ్డలకు అండగా నిలవాలి.

## ఖరీఫ్ పంట బీమా పథకానికి రూ.132. 58 కోట్లువిడుదల

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రైతులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఖరీఫ్ పంట బీమా పథకానికి రూ.132కోట్ల 58 లక్షల రూపాయలను విడుదల చేసింది. దీంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర వాటా 50 శాతం నిధులు విడుదలయ్యాయి. ముందస్తు ప్రీమియం సబ్సిడీగా చెల్లించడానికి ఈ నిధులు వినియోగించనున్నారు. ఇక 14 రకాల ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం కనీస ధరలను పెంచిన సంగతి తెలిసిందే.

## బ్యాంకు ఉద్యోగి ఇంట్లో చోరీ

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** బ్యాంకు ఉద్యోగి ఇంట్లో చోరీ సంఘటనపై శుక్రవారం పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్టీసీ కాలనీ 2వ లైన్ కు చెందిన మోహనరావు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చి చూడగా తలుపు తాళాలు పగలగొట్టబడి ఉన్నాయి. బీరువాలో దాచిన 145 గ్రాముల బంగారం, రూ. లక్ష నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వైసీపీ పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించండి

**కమిషనర్‌కు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి వినతి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి డిమాండ్ చేశారు. శుక్రవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ ప్రజాధనం దోచుకోవడం అతిపెద్ద నేరం మాత్రమే కాదు ... మహాపాపం కూడా అని ఎద్దేవా చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లు దోచుకున్న ఎవర్నీ వదలొద్దు, నాడు వైసీపీ నేతల పాపం నేడు ప్రజలకు ప్రమాదకరంగా మారిందన్నారు. నాణ్యతలేని పనులు చేసిన కాంట్రాక్టర్లపై వారికి సహకరించిన అధికారులపై, క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థ పై సైతం చట్టప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. పారదర్శకత , జవాబుదారీ తనంతో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత అధికారులు, పాలకులపై ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు అధికారులు, క్వాలిటీ కంట్రోల్ వారు , స్థానిక కూటమి నేతలు పర్యవేక్షించాలి... నాణ్యతాప్రమాణాల్లో రాజీ పడకుండా పనుల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. కమిషనర్‌ను వారిలో జనసేన నగర నాయకులు మెహబుబ్ బాషా , కోలా అంజి , పడిసపోగు రమేష్ , నందూరి స్వామి , మహేష్ తదితరులు ఉన్నారు.



# గుంటూరులో భారీ వర్షం

- పలుచోట్ల రోడ్లు జలమయం
- మురుగు కాలువలో అప్పుడే నిలిచిన నీరు
- కార్పొరేషన్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న జనం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత రెండు రోజుల నుంచి వాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. ఒక్కసారిగా ఎండ తీవ్రత తగ్గిపోయింది. దీంతో రెండు రోజుల నుంచి గుంటూరు జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. బుధవారం తెల్లవారుజాము నుంచి అడపాదడపా వర్షం పడుతోంది. దీంతో గుంటూరులో పలు రోడ్లు జలమయం అయ్యాయి. పల్లంగా ఉన్నచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. గుంటూరులో బ్రాడీపేట, అరండల్ పేట, లక్ష్మీపురం, నెహ్రూ నగర్, మంగళ దాస్ నగర్ , కొత్తపేట, పాత గుంటూరు, బస్టాండ్ సెంటర్, అయితే ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గుంటూరులో డొంక రోడ్డు లోని మూడు వంతెనల కింద కూడా వర్షపు నీరు చేరింది. పాత గుంటూరు పరిధిలోని యాదవ బజార్, సంగడిగుంట, మసీద్ సెంటర్ పరిధిలో కూడా సైడు కాలువలో వర్షపు నీరు చేరి ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంతాల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పర్యటించి పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కొన్నిచోట్ల శానిటరీ ఇన్స్పెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక హాస్పిటల్స్. ఎక్కువగా ఉన్న కొత్తపేటలో మురుగు కాల్వల్లో నీరు ఎక్కువగా చేరింది. దీనివల్ల కొన్నిచోట్ల రెండు రోజులు కురిసిన చిన్న వర్షానికి కాల్వల వద్ద దుర్గంధం వెదజల్లుతోంది. కార్పొరేషన్ సిబ్బంది సిబ్బంది ఏం చేస్తున్నారు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక గుంటూరు జిల్లాలో పలు రూరల్ ప్రాంతాల్లో కూడా వర్షం అక్కడక్కడ చెదురుముదురుగా ఒక మోస్తరు భారీ వర్షం పడింది. దీంతో బుడంపాడు, నారాకోడూరు, తెనాలి మార్గంలో పొలాల్లో కూడా అక్కడక్కడ నీరు నిలిచింది. వర్షం పోయిన తర్వాత రెండు రోజులకు రైతులు వ్యవసాయ పనులు చేసే అవకాశం కూడా ఉంది. వాతావరణ కేంద్రం జరిగినట్లు మే 27న కాకుండా వారం ముందే ఋతుపవనాలు ప్రవేశించి నట్లు కనిపిస్తోంది. ఈనెల 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కాబోతోంది. రోహిణి కార్తికి.ముందు ఇలా వర్షాలు కురవటం గత 13 సంవత్సరాలతో పోల్చుకుంటే మళ్లీ ఇప్పుడు కనిపిస్తోందని పలువురు చెబుతున్నారు.



ఇదిలా ఉండగా ఋతుపవనాలు జూన్ 1 నాటికి పూర్తిగా విస్తరిస్తే గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం వారం ముందే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. దీని తగ్గట్టు వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు అవసరమైన మేరకు విత్తనాలను సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఈ రెండు రోజుల తర్వాత వర్షాలు తగ్గితే రోహిణి కార్తి ప్రభావం వల్ల మరో మూడు నాలుగు రోజులు ఎండలు ఉండే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది. మొత్తం మీద గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షాలు ముందు వచ్చినట్లేనని చెబుతున్నారు.

# పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం : సీఎం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

**మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం**

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్క్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

# టీడీపీలో కోవర్టులున్నారా..?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీలో కోవర్టులు ఉన్నారా అంటే అధినేత హోదాలో చంద్రబాబు మహానాడులో చేసిన వ్యాఖ్యలు చూస్తే కనుక అవునేమో అనిపిస్తుంది..తెలుగుదేశం పార్టీలో కోవర్టులు ఉన్నారా అంటే అధినేత హోదాలో చంద్రబాబు మహానాడులో చేసిన వ్యాఖ్యలు చూస్తే కనుక అవునేమో అనిపిస్తుంది. కోవర్టులు ఉన్నారని బాబు మహనాడు సాక్షిగా కుండబద్దలు కొట్టారు. పైగా వారంతా వైసీపీ నుంచి వచ్చిన వారు అని అంటున్నారు. వారిని వలస పక్షులు అని పేరు పెట్టారు. వారు వస్తూంటారు, పోతూంటారు, కార్యకర్తలే ఎప్పటికీ శాశ్వతం అని కూడా బాబు అన్నారు. అయితే బాబు ఈ మాటలు అన్నపుడు వేదిక మీద చాలా మంది ముఖాలలో మార్పు కనిపించింది. నిజానికి 2014 నుంచి 2024 దాకా ఇంకా చెప్పాలీ అంటే ఈ రోజు దాకా వైసీపీకి వలేసి మరీ అనేక మంది నాయకులను తెలుగుదేశం పార్టీ తీసుకుంటోంది. అలా వచ్చిన వారికి పదవులు కూడా కట్టబెడుతోంది. 2014 నుంచి 2019 మధ్యలో చూస్తే కనుక ఏకంగా 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్చుకున్నారు. వారిలో ఏకంగా నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. ఇతరులకు కీలకమైన బాధ్యతలు హోదాలు ఇచ్చారు. మరి ఆ వలస పక్షుల వల్ల పార్టీ బాగుపడలేదు, 2019లో ఓటమి పాలు అయింది. అందులో కూడా కొంతమంది కోవర్టులు ఉండే ఉంటారని అంటున్నారు. ఇక ఇపుడు చూస్తే 2024 నుంచి ఈ రోజుకీ చాలా మంది వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. వారిలో కొందరు మంత్రులు అయ్యారు. మరి కొందరు ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యారు. వారంతా అధికార రాజముద్రతోనే ఉంటున్నారు. మరి వలస పక్షులు వస్తారు పోతారు అని ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు ఈ



ప్రకటన చేసినపుడు అలాంటి వారిని ఎందుకు చేర్చుకోవడం అన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. అంతే కాదు, టీడీపీకి నాయకుల కొరత ఏమీ లేదు కూడా. ఇలా వచ్చిన వారికి పదవులు ఇవ్వడం ద్వారా మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరుగుతుంది కదా అన్న చర్చ కూడా ఉంది. అయినా సరే ఈ కండువాలు కప్పే కార్యక్రమం ఆగదు, మరి అది ఆగకపోతే అది పక్కా రాజకీయం అయితే అందులో వ్యూహం ఉంటే మరి దాని మీద విమర్శలు చేసుకోవడం కూడా వ్యర్థమే అని అంటున్నారు. ఆ మాటకు వస్తే కోవర్టులు అన్ని పార్టీలలోనూ ఉంటారని అంటున్నారు. వారు వేరే పార్టీల నుంచి వచ్చిన వారే కానక్కరలేదు. ఉన్న పార్టీలో అవకాశాలు దక్కని వారు కూడా వేరే పార్టీలలో బెర్తులు పదిలం చేసుకోవడానికి కూడా ఈ రకంగా ఇక్కడి మాటలు అక్కడకు మోసుకుని వెళ్తారు అని అంటున్నారు. ఇదంతా ఈ రోజే మొదలు కాలేదు, ఎప్పటి నుంచో సాగుతోంది. అందుకే దానికి అయారాం గయారాం అని పేరు పెట్టారు. మరి కార్యకర్తలే శాశ్వతం అన్నప్పుడు వలస పక్షులకు అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్న పార్టీలో అయిదేళ్ళు అన్నీ అనుభవించి చివరి నిముషంలో ఈ వైపునకు వస్తే మళ్ళీ వారిని ఆదరించి పదవులు కట్టబెట్టడం వల్ల క్యాడరే నిజంగా నలిగిపోతుంది అని అంటున్నారు. వారే మళ్ళీ రాజ్యం చేస్తూంటే వారి కిందన పనిచేయ డానికి క్యాడర్ మనసు చంపుకోవాల్సి వస్తోందని కూడా అంటోంది. కార్యకర్తే అధినేత అన్న స్లోగన్ టీడీపీ ఈ మహానాడులో ఇచ్చింది. అది నిజంగా మంచి స్లోగన్. దానిని నినాదంగానే పరిమితం చేయకుండా ఉండాలంటే ఇతర పార్టీల నేతలను చేర్చుకోకుండా ఉండడమే బెస్ట్ అని అంటున్నారు. దాని వల్ల కోవర్టుల బెడద కూడా తగ్గుతుందని అంటున్నారు. నాయకుడు పార్టీ మారినా క్యాడర్ మారదు, పైగా ఆ వైపు నుంచి ఈ వైపునకు ఎవరైనా వచ్చినా వారితో కలసి పనిచేయడానికి కూడా ఇష్టపడదు. ఇది కేవలం టీడీపీకే కాదు అన్ని పార్టీలకూ వర్తించే సూత్రమే. బాబు కోవర్టులు అని అంటున్నారు కాబట్టి ఇతర పార్టీలకు టీడీపీ డోర్స్ క్లోజ్ చేయడమే మేలు అని కూడా సూచనలు వస్తున్నాయి.

# భర్త మరణించిన వారి భార్యలకు స్పౌజ్ పింఛన్

- నెలకు రూ.4,000 అందజేత
- జూన్ 12 ముహూర్తం ఫిక్స్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్‌లకు సంబంధించి మార్పుల్ని తీసుకొచ్చింది. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ మంజూర్ చేయడంతో పాటుగా దివ్యాంగులైన విద్యార్థులకు అకౌంట్‌లలో పింఛన్ డబ్బుల్ని జమ చేస్తోంది. అలాగే ఒకటో తేదీ సెలవు దినం అయితే.. ముందురోజే పింఛన్ పంపిణీ చేస్తోంది. అలాగే స్పౌజ్ కేటగిరిలో పింఛన్‌లకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో పింఛను తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. ఈ మేరకు ప్రభుత్వం 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య మరణించిన వారి భార్యలకు స్పౌజ్ పింఛను కింద నెలకు రూ.4,000 ఇవ్వనున్నారు. వచ్చే నెల నుంచి వారికి ఈ డబ్బులు అందజేస్తారు. సుమారు 89,788 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వంపై నెలకు రూ.35.91 కోట్ల అదనపు భారం పడుతుంది. జూన్ 12న రాష్ట్ర ప్రభుత్వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు పింఛను ఈ పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తారు. గత ప్రభుత్వం వితంతువు పింఛన్ల మంజూరును ఆపివేసింది.. ఆ తరువాత ఎన్నికలు రావడంతో ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయంపై దృష్టి సారించింది. భర్త చనిపోతే ఎన్నో కుటుంబాలు




ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. అందుకే వారికి సహాయం చేయాలని నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి లబ్ధిదారుల జాబితాను పంపించారు. అర్హులైన వారి నుంచి పత్రాలు స్వీకరించి సెర్ప్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛనుకు అర్హులైన వారి జాబితాను తయారు చేశారు. కూటమి ప్రభుత్వం గత నెల 24న స్పౌజ్ పింఛను పథకాన్ని ప్రారంభించింది. మరణించిన వ్యక్తి వివరాలు, మరణ ధ్రువపత్రం, భార్య వివరాలను సచివాలయంలో అందజేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. 2024 నవంబరు నుంచి మరణించిన వారి భార్యలకు కూడా ఈ పింఛను వర్తిస్తుంది. అయితే, కొన్ని దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. 'ముందుగానే భార్య పింఛను పొందడం, భార్యాభర్తలు ఇద్దరూ చనిపోవడం, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో భార్యాభర్తలు ఇద్దరూ ఒకేచోట లేకపోవడం, మరణ ధ్రువపత్రం అందించక పోవడం, ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండడం, అందుబాటులో లేకపోవడం, సాంకేతిక కారణాలు, భార్య మళ్లీ పెళ్లిచేసుకోవడం' వంటి కారణాల వల్ల దరఖాస్తులు తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. పింఛన్ దరఖాస్తుకు సంబంధించి.. తిరస్కరణకు గల కారణాలను ప్రతి దరఖాస్తుకు జత చేశారు. ఇకపై భర్త చనిపోయిన భార్యలకు ఆ మరుసటి నెల నుంచే పింఛన్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

## మహానాడు చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ వెల్లడి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** కడప గడపలో జరిగిన మహానాడు చరిత్రపుటల్లో నిలిచి పోతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆయన మహానాడు కార్యక్రమంలో పాల్గొని తిరిగి గుంటూరు వచ్చిన సందర్భంగా శుక్రవారం మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టించి పనిచేసే మహానాడు విజయానికి కృషి చేశారని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కి నమ్మకమైన నిజమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. 1982లో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల వ్యవధిలో ముఖ్యమంత్రి కాకలిగారని తెలిపారు .ఆయన స్ఫూర్తితో పార్టీని తన భుజాలపై వేసుకుని విజయవంతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుపుతున్నారని తెలిపారు. ఒక మహా పండుగను మహానాడుతో చూశానని తెలిపారు. గతంలో కంటే కూడా ఈ మహానాడు పండుగ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నిలిపింది అన్నారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్వహించిన మహానాడు అందరికీ గుర్తుండేలా నిర్వహించారని చెప్పారు .రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా తెలుగుదేశం అభిమానులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చారని చెప్పారు. ఇది తెలుగుదేశం పార్టీ కున్న ప్రత్యేకత అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఒక సిస్టం ఉంటుందని దానిని అందరూ తూచ తప్పకుండా పాటిస్తారని తెలిపారు. మహానాడులో పేద బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రజలకు కావలసిన తీర్మానాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని చెప్పారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ యువతలో ఉత్సాహాన్ని నింపారన్నారు. అతిరథ మహా రదులతో జరిగిన ఈ మహానాడు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు.

## కన్జర్వేషన్ రిజర్వుగా ఉప్పలపాడు పక్షుల కేంద్రం నోటిఫైకి ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం 1972 ప్రకారం కన్జర్వేషన్ రిజర్వుగా, మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలోని మంచినీటి చెరువును చిత్తడి నేలగా ప్రకటించడానికి నిర్వహించిన గ్రామ సభలు, నిబంధన వివరాలను జిల్లా అటవీశాఖ అధికారి ఎం. హిమ శైలజ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా, సిరిపురంలోని మంచినీటి చెరువును చిత్తడి నేలగా నోటిఫై చేయడానికి గ్రామ సభలలో గ్రామస్తులు, సంబంధిత శాఖలైన రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అధికారులు సమ్మతి తెలిపినందున రాష్ట్ర స్థాయి ఆమోదం కోసం నోటిఫై ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పశుసంవర్ధక శాఖ జేడిఎ సత్యనారాయణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం, పెదకాకాని తహసిల్దార్ కృష్ణ కాంత్. మండల సర్వేయరు ఆంజనేయులు, ఈఓపిఆర్డీ శ్రీనివాసులు, మేడికొండూరు ఎంపీడీవో తోట చందన, ఎఫ్ ఆర్ ఓ పోతురాజు, ఆర్ డబ్లు ఎస్ ఏఈ హారిక. ఉప్పలపాడు సర్పంచి కర్నాటి శ్రీనివాసరావు, ఈడిసి చైర్మన్ హరిబాబు, వైస్ చైర్మన్ సాంబశివరావు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య, ఆత్మశుద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్ర ప్రదేశ్ 2025లో భాగమవుతున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రెండు కోట్ల మందితో జూన్ 21వ తేదీన యోగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 2వ తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచిత యోగ తరగతులు చేపట్టనున్నామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని మన జీవితాల్లో మెరుగుపరిచే గొప్ప ఆయుధమని తెలిపారు యోగా ద్వారా అంతఃకరణ శుద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యోగా గురువు జుజ్జురి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగాతో కేవలం ఆరోగ్యమే కాదని మన జీవన సరళి మారుతుందని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి రోజు శిక్షణ అందిస్తామని వెల్లడించారు. అనంతరం యోగాంధ్రప్రదేశ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# ఆసియా క్రీడల్లో రన్నర్ రజతకు స్వర్ణం

## 400 మీటర్ల రిలే పరుగులో సత్తా

మంగళగిరి, మేజర్ న్యూస్:

ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ క్రీడాకారిణి కుంజా రజిత ప్రతిష్టాత్మక ఆసియా క్రీడల్లో మరో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాలోని గూమి నగరంలో గురువారం జరిగిన 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ తరపున 400 మీటర్ల రిలే పరుగు జట్టులో పాల్గొన్న రజిత అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచింది. ఫలితంగా భారత్ రిలే పరుగు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయి భారత్ మహిళా రన్నర్లు జిస్నా మ్యాథ్యూ, రూప చౌదరి మరియు సుభ వెంకటేషనులతో కూడిన 400 మీటర్ల రిలే పరుగు జట్టులో రజిత కూడా పాల్గొంది. ఈ జట్టు 3.34 సెకన్ల వ్యవధిలో నిర్ణీత దూరాన్ని చేరుకొని ఫైనల్స్ లో వియత్నం శ్రీలంక జట్లను అధిగమించింది. 2013 తర్వాత తిరిగి ఈ ఈవెంట్లో స్వర్ణ పతకం సాధించడం విశేషం. ఈ సందర్భంగా రజితను యూని వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారా యణన్ అభినందించారు. అంతర్జాతీయ క్రీడల్లో రజిత చూపిన ప్రతిభ దేశ ప్రతిష్టని కాకుండా యూనివర్సిటీ కీర్తిని మరింత ఇనుమడింప





చేసిందని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. రజితలోని కృషి పట్టుదల అంకితభావం ఆమెను విజయ తీరాలకు చేర్చాయని ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్ ప్రశంసించారు. స్పోర్ట్స్ డైరెక్టర్స్ అనూప్ సింగ్ సూర్యవంశ, సుస్మితా సింగ్, శ్రీపతి లతో పాటు పలువురు యూనివర్సిటీ ప్రముఖులు రజితకు శు భాకాంక్షలు తెలిపారు.

కెఎల్ యులో వెబైల్ యాప్స్ సెంటర్ ఆఫ్ డిజిటల్ అండ్ ఎఐ ఎక్సలెన్స్

# నూతన కార్యాలయం ప్రారంభం

**- కెఎల్ యు- ఇండస్ట్రీ ఆన్ క్యాంపస్ మోడల్‌కు నూతన ఆరంభం**



తాడేపల్లి, మేజర్ న్యూస్:

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో కెఫిన్ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ వెబైల్ యాప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ డిజిటల్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ (సిఒడిఇ ) ను ప్రారంభించారు. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులకు ఎఐ, డిజిటల్ టెక్నాలజీలపై ప్రత్యక్ష పరిశ్రమ అనుభవం లభించనుంది. ఇది విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో కీలకమైన ముందడుగు అని వెబైల్ యాప్స్ సీఈఓ నజీష్ మీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సిఒడిఇ కేంద్రం ద్వారా విజయవాడను డిజిటల్ మరియు ఎఐ కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో అధిక నైపుణ్య ఉద్యోగాల సృష్టి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులను తయారుచేసే ప్లాట్‌ఫారమ్ ఇది అని తెలిపారు. కెఫిన్ టెక్నాలజీ గ్రూప్ సీఈఓ శ్రీకాంత్ నాదెళ్ల మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ-రహిత శిక్షణ ఇవ్వడం ద్వారా సంస్థ వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించగల మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సిఒడిఇ ప్రత్యేకతల గురించి వివరించారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం కల్పించే కోర్సుల ఏకీకరణ, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణమైన టెక్ నైపుణ్యాల అభివృద్ధి, విజయవాడను కేంద్రంగా తీసుకున్న శక్తివంతమైన ప్రతిభా పర్యావరణం, సాంకేతికత, కనెక్టివిటీ మౌలిక సదుపాయాల్లో ప్రాభవం ఉన్న సంస్థల పరిచయం వంటి ఎన్నో అసమానమైన ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. కెఫిన్ టెక్నాలజీస్ గురించి వివరిస్తూ భారతదేశంలో అతిపెద్ద ఇన్వెస్టర్, జారీదారుల సర్వీస్ ప్రొవైడర్ గా మ్యూచువల్ ఫండ్స్, పెన్షన్, కార్పొరేట్ బాండ్స్ వంటి డొమైన్‌లలో పూర్తి సేవలు అందిస్తుందన్నారు. జాతీయ స్థాయిలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు బిఎస్ఈలో లిస్టెడ్ సంస్థగా పేరు గాంచిందన్నారు. జనరల్ అట్లాంటిక్ (జిఎ) ప్రైవేట్ ఈక్విటీ ప్రమోటర్ గా ఉందన్నారు. వెబైల్ యాప్స్ అనే సంస్థ 2011లో హైదరాబాలో స్థాపించబడిన టెక్నాలజీ కంపెనీ అని అన్నారు. వెబ్, మొబైల్, క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లలో పూర్తి ఉత్పత్తి, అభివృద్ధి సేవలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (ఎఐ), ఫిన్‌టెక్ మరియు రిటైల్ విభాగాల్లో ప్రత్యేక అనుభవం కలిగిన సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ ఎమ్.వి. నాయర్, జనరల్ అట్లాంటిక్ ఆపరేటింగ్ పార్ట్నర్ శ్రీనివాస్ పెద్దాడ, కెఫిన్ టెక్నాల జీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీకాంత్ నాదెళ్ల, వెబైల్ యాప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ నజీష్ మీర్ , కెఎల్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ, ప్రో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుమన్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీటీఓ వెంకట గిరి వోంకయల, చీఫ్ పీపుల్ ఆఫీసర్ సుజయ్ పుత్రాన్, వెబైల్ యాప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భరత్ వైఎన్‌వీ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**- రాష్ట్ర మహిళా కమిషనర్ రాయపాటి శైలజ**



పెదకాకాని మేజర్ న్యూస్ :


సామాజిక సేవా కార్యక్రమాలు సిబార్ దంత వైద్య కళాశాలలో నిర్వహించటం అభినందనీయమని రాష్ట్ర మహిళా కమిషనర్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిబార్ దంత వైద్య కళాశాలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉచిత హెచ్ పి వి శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శైలజ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళలందరూ గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ను తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

ప్రైవేటు సంస్థలు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి తద్వారా ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నవీన గర్భాశయ క్యాన్సర్ కారణాలు, నివారణలో వ్యాక్సిన్ యొక్క పాత్రను వివరించారు. డాక్టర్ లింగమనేని కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో ఉచితంగా వ్యాక్సిన్ అందించి ఈ శిబిరం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి వంద మందికి పైగా మహిళలు విచ్చేసి హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి. కృష్ణమోహన్, డాక్టర్ బి.వి.రమణారెడ్డి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో

# అంతరాయం

తాడేపల్లి, మేజర్ న్యూస్:



తాడేపల్లి పట్టణ పరిధి .లోని బోసు బొమ్మ సెంటర్, సాంబి రెడ్డి హోటల్ రోడ్, మున్సిపల్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సురేష్ బాబు శుక్రవారం తెలిపారు. నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున ఆయా ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ కు సహకరించాలని ఆయన కోరారు.

# దుకాణాలు ద్వారా రేషన్ బియ్యం పంపిణీకి రంగం సిద్ధం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .జూన్ 1 నుంచి దుకాణాల ద్వారా రేషన్ పంపిణీకి రంగం సిద్ధమయింది .రేషన్ డీలర్లు కార్డుదారులకు సేవలు అందించేందుకు మండల లోని 18 గ్రామాల్లో. డీలర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది . రేషన్ దుకాణాల్లో ధరల పట్టిక స్టాక్ బోర్డును ఏర్పాటు చేసుకోవాలని, ప్రతినెల ఒకటి నుంచి 15 వరకు ఆదివారాల్లోనూ సరుకులను పంపిణీ చేయాలని విధిగా ఆదేశాలు పంపినట్లు తెలుస్తుంది . ప్రతినెల ఒకటి నుంచి ఐదు వరకు దివ్యాంగులు ,వృద్ధులకు ఇంటి వద్ద నేరేషన్ పంపిణీకి సిద్ధం చేశారు. కార్డుదారులకు వాట్సప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు తగు సమాచారాన్ని అందించాలని ఉన్నత అధికారులు డీలర్లకు ఆదేశించినట్లు తెలుస్తుంది..

## రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన ముగ్గురు మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

దైవదర్శనానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో తెనాలికి చెందిన ముగ్గురు మహిళలు మృతిచెందారు. తెనాలికి చెందిన ఝాన్సీ రాణి, ఆమె కుమారుడు నాగార్జున, సూర్యకుమారి, సరస్వతి, పార్వతిలు అరుణాచలేశ్వరుని దర్శనానికి బయలుదేరారు. కారులో వెళుతుండగా మేదరమెట్ల వద్ద కారు ప్రమాదానికి గురవ్వడంతో కన్నెగంటి ఝాన్సీ రాణి, సూర్యకుమారి, సరస్వతిలు మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాలను శుక్రవారం తెనాలి తీసుకువచ్చారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పలువురు ప్రముఖులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న దుగ్గిరాలఎస్సై ఎస్. వెంకట రవి



**దుగ్గిరాల, మేజర్. న్యూస్ :**

ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలను శుక్రవారం ఎస్ఐ ఎస్ వెంకట్ రవి తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుమును విధించారు. వాహన డ్రైవర్ల కుహెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి వాహనానికి డ్రైవింగ్ లైసెన్సీ విధిగా ఉండాలని ,అధిక వేగంగా వెళ్ళరాదని వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. తెనాలి దుగ్గిరాల. రహదారిలో దుగ్గిరాల లాకులు వద్ద విధిగాతనిఖీలు నిర్వహించి ఆపరాధ రుసుమును విధించారు. రహదారిపై ప్రయాణం చేసే సమయంలో వాహన దారులు హెల్మెట్‌ను ధరించి ప్రతి ఒక్కరు తమ తమ తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట రవితో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరఫా ఉపవాసంతో రెండేళ్ల పాపాల మన్నింపు

## - జనాబ్ అబ్దుల్ జాబిర్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

జిల్ హిజ్జా మాసంలోని అరఫా రోజు ఎవరైతే ఉపవాసం పాటిస్తారో వారి ఒక సంవత్సరం ముందు పాపాలు, ఆ తరువాత ఒక సంవత్సరం పాపాలు మన్నించబడతాయని జనాబ్ అబ్దుల్ జాబిర్ అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ మస్జీద్ -ఎ-మొహమ్మద్ లో శుక్రవారం జుమా ఖుత్బా ప్రసంగించారు. జిల్ హిజ్జా నెలలో దైవ ప్రవక్త స.అ.సం నఫిల్ నమాజ్ లు, నఫిల్ ఉపవాసాలు పాటించే వారని, మనకు కూడా అటువంటి ఆచరణల వల్ల పుణ్యాలు చేసే గొప్ప అవకాశం కలుగుతుందన్నారు. రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాసాలు ఫరజ్ ఉపవాసాలు అని, జిల్ హిజ్జా మాసంలోని 10రోజుల ఉపవాసాలు నఫిల్ ఉపవాసాలు అన్నారు. ఖుర్బానీ అనేది అల్లాహ్ కు-దైవ దాసుడికి సంబంధించిన విషయమన్నారు. పేరు చెప్పుకోవడం కోసం ఇచ్చే ఖుర్బానీ అల్లాహ్ ఎంత మాత్రం స్వీకరించదన్నారు. దైవ దాసుడు ఇచ్చే ఖుర్బానీ వల్ల రక్త -మాంసాలు అల్లాహ్ కు చేరవని, దైవభీతి మాత్రమే చేరుతుందన్నారు. ప్రవక్త స.అ.సం. జీవిత చరిత్రను పరిశీలిస్తే పడుకునేందుకు చాప కూడా ఉండేది కాదని, కానీ బక్రీద్ పండుగకు ప్రతి ఏటా రెండు పొట్టేళ్లను ఖుర్బానీ ఇచ్చేవారన్నారు. ఖుర్బానీ అంటేనే దైవభీతి, ఏకాగ్రత,చిత్తశుద్ధి అని, ఖుర్బానీ ఇవ్వాలనే ఆలోచన ప్రతి ఒక్కరికీ రావాలన్నారు. ఖుర్బానీ ఇచ్చే పొట్టేలు కు ఒక సంవత్సరం పై బడిన వయస్సు ఉండటంతో పాటు పళ్ళు గమనించాలన్నారు. పొట్టేలు కొమ్ములు విరిగి ఉండరాదని, చెవి కొరికి ఉండకూడదని, నాలుగు కాళ్లు సరిగా ఉండాలన్నారు. చిత్తశుద్ధితో ఖుర్బానీ ఇవ్వాలని, పేరు కోసం ఖుర్బానీ ఇస్తే అల్లాహ్ స్వీకరించదన్నారు. ముస్లిం సమాజంలో స్త్రీలు జుబాహ్ చేయకూడదనే వాదనలేకపోలేదని, అయితే స్త్రీలు కూడా జుబాహ్ చేయవచ్చునన్నారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు ఇంటిల్లపాది సదాచరణ చేస్తారో అటువంటి ఇల్లు స్వర్గం వంటిదని ప్రవక్త స.అ.సం చెప్పారని గుర్తుచేశారు. జిల్ హిజ్జా మాసంలోని బక్రీద్ పండుగ ముందురోజు ఏ వ్యక్తి అయితే అరఫా ఉపవాసం పాటిస్తాడో అటువంటి వ్యక్తి ఒక సంవత్సరం ముందు చేసిన పాపాలు, ఒక సంవత్సరం తరువాత చేసే పాపాలు మన్నించబడతాయని తెలిపారు. ఒకవేళ చిన్న చిన్న పాపాలు కూడా చేయని వారి పెద్ద పాపాలు తౌబా చేసుకోవడం ద్వారా అల్లాహ్ క్షమించివేస్తాడన్నారు. ఒకవేళ పెద్ద పాపాలు కూడా చేయకుండా ఉంటే అటువంటి వారికి రెట్టింపు పుణ్యాలు లభిస్తాయన్నారు. జిల్ హిజ్జా మాసంలో జికిర్, తక్బీర్ లతో పాటు ఖురాన్ పఠనం చేసినట్లయితే రెట్టింపు పుణ్యాలు లభిస్తాయన్నారు. దైవ ధ్యానంతో మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఇహ, పరలోకాల్లో సాఫల్యం చేకూరుతుందన్నారు.



## భవాని పీఠంలో కోటేశ్వర శర్మ దంపతులకు సత్కారం..

**తాడికొండ, మేజర్ న్యూస్ :**

తాడికొండ మండలం కేంద్రం అయిన తాడికొండ శివాలయం వీధి నందు గల భవాని పీఠం వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ ధర్మపత్ని సుగుణ షష్ఠి పూర్తి మహొత్సవం తాడికొండ శివారు లో గల భవాని శక్తీ పీఠంలో ఈరోజు జరిగింది ఈ కార్యక్రమం లో భాజపా మండలం అధ్యక్షులు బండ్ల అశోక్ ప్రధాన కార్యదర్శి గూడూరు ప్రదీప్ కుమార్ కోట సాంబశివరావు షేక్ బిలాల్ జవ్వది సురేష్ ఎటుకూరి రమేష్ ఈ మహొత్సవం లో పాల్గొని భవాని పీఠధిపతి కోటేశ్వర శర్మ దంపతులను సాల్వతో సత్కరించి దంపతులచే కేక్ కటింగ్ చేయించటం జరిగినది.



# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం : డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు

**పెదకాకాని మేజర్ న్యూస్:**

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని,పెదకాకాని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకాని ఎంపీడీవో కార్యాలయంలో సి ఆర్ ఏ ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలను పనికి పంపించకుండా బడులకు పంపించాలని తెలియజేశారు. జిల్లా సి ఆర్ ఏ ఎఫ్ సమన్వయకర్త కే.సమీర్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు




నిరోధానికి జీవో ఎంఎస్ నెంబర్ 31 కఠినంగా అమలుపరిచారని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా 2 సం.లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధించబడుతుందని తెలిపారు. బాల,బాలికలను పన్నులకు పంపించిన, పనిలో పెట్టుకున్న, లైంగిక వేధింపులకు గురి చేసిన శిక్షార్హులని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఒ ఎస్. వెంకటరమణ, సూపర్వైజర్, పంచాయతీ అధికారులు, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత రాష్ట్రాల హక్కుల సాధనకై ఉద్యమించాలి

## డీజేపసీ నేషనల్ చైర్మన్ గాలి వినోద్ కుమార్

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

దక్షిణ భారత రాష్ట్రాల హక్కుల సాధనకై మేధావులు, కవులు, కళాకారులు, సకల జనులు ఉద్యమించాలని దక్షణాది జాయింట్‌యాక్షన్ కమిటీ (టీజేఏసీ) నేషనల్ చైర్మన్ గాలి వినోదక్కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలోజరిగిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాది వారి ఆధిపత్యం ఇక్కనా ఇకపై తెల్లదన్నారు.దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎక్కువ పన్నులు జీఎస్టీ రూపంలో చెల్లిస్తూ దేశ ఆర్థిక వృద్ధితో దక్షిణాది రాష్ట్రాలు ముందుంటున్నాయి.అన్నారు. దక్షణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచిరావలసిన నిధుల వాటాను ఇవ్వకుండా కేంద్ర పాలకులు పక్షపాతం వ్యవహరిస్తున్నారన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి78 సంవత్సరాలు గడుస్తున్న దేశ ప్రధానులుగా ఉత్తరాదివారే ఎక్కువ కాలం ప్రధానులుగా ఉంటున్నారన్నారు. జరగబోయేపార్లమెంట్ సీట్ల పునర్వభజన సీట్లలో జనాభా ప్రాతిపదికన చూసుకుంటే దక్షిణాది రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న 130 స్థానాలమంచి 100 స్థానాలకు పడిపోయే ప్రమాదం




ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకే భాష ఒకే మతం, ఒకే ఎన్నికపేరిట హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తుందన్నారు. మన భాష, సంస్కృతులను, దక్షిణాది రాష్ట్రాల అస్థిత్వాన్నిదెబ్బతీసే విధంగా కుట్ర చేస్తున్నారని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు చేయాలని, సుప్రీంకోర్టు బెంచిఏర్పాటు చేయాలని, నీట్, నెట్, యూపీఎస్ పరీక్షల కోసం ప్రత్యేక రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, నదీ జలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# నేడు పిన్నెల్లి లో పెన్షన్ పంపిణీ కి ఎమ్మెల్యే యరపతినేని రాక

**మాచవరం, మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఈనెల 31వ తేదీన మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో వెంగళరావు శుక్రవారం తెలిపారు శనివారం నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరవుతారని మండలంలోని అన్ని గ్రామాల మరియు ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ దారులు ఇబ్బంది పడకుండా 31వ తేదీనే నేరుగా లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది ఈ పెన్షన్లు పంపిణీ చేస్తారని ఎంపీడీవో వెంగళరావు తెలిపారు.

# నిరాదారిత రాతలు రాస్తే కబడ్దార్..

**- అరాచక సాక్షి పై కేసులేస్తాం..!**

**- నిరసన కార్యక్రమంలో మాచర్ల టిడిపి నాయకులు.**

**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

పత్రికా ధర్మాలకు.,విలువలకు మాయని మచ్చ అరాచక సాక్షి ( పేరు మార్చడం జరిగింది) పత్రిక అని మాచర్ల పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక నెహ్రూనగర్ లోని టీడీపీ కార్యాలయం వద్ద అరాచక సాక్షి పత్రిక పత్రులను నాయకులు తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వపైనా, ఎమ్మెల్యే జూలకంటి పై తప్పుడు కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోమని.., రాజకీయ కరపత్రికగా చెలామణి అవుతున్న అరాచక సాక్షిపై కేసులు వేసి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఏడాది పాలనలో నియోజకవర్గం అభివృద్ధే పరమావధిగా భావించి.., ఎమ్మెల్యే జూలకంటి అహర్నిశలు పాటుపడుతుంటే.. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి తన



నీచ రాజకీయాలతో పచ్చని పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలను రెచ్చగొడుతున్నారని వారు ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని దోచుకున్న అవినీతి సొమ్ముతో స్థాపించిన మీడియాతో జగన్ రెడ్డి నిత్యం సమాజంపై దాడి చేస్తూ..,తన సైకోయిజాన్ని జనంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు కథనాలు ప్రచురిస్తే సహించం..!

**- సైకో పత్రిక అబద్దపు సాక్షి దగ్ధం..**

**- నిరసనలో కారంపూడి టిడిపి నాయకులు..**



**కారంపూడి, మెజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం పైన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పై నిరాధారమైన తప్పుడు కథనాలు రాస్తే సహించేది లేదని కారంపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ ప్రధాన కూడలిలో సైకో పత్రిక (తమరి పత్రిక కాదు అని బ్రాకెట్) అబద్ధపు సాక్షి ప్రతులను( పేరు మార్చడం జరిగింది) తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అవినీతి పత్రికను స్థాపించిన జగన్ రెడ్డి.. విలువలు దిగజారేలా నిత్యం అబద్దాలను వండి వారుస్తున్నారని..,. కూటమి ప్రభుత్వం పై బురదజల్లే కథనాలను రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇష్టారాజ్యాంగా తమ నాయకుడు బ్రహ్మానంద రెడ్డి పై కించపరిచేలా వార్తలు రాస్తే.., కేసులు నమోదు చేసి న్యాయపోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు అవినీతి సాక్షి..

## నిరసన కార్యక్రమంలో దుర్గి మండల టిడిపి నాయకులు

**దుర్గి మేజర్ న్యూస్ :**

వైసీపీ జేబు పత్రికకు కాలం దగ్గరపడిందని దుర్గి కూటమి పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం దుర్గి మండల కేంద్రంలో జగన్ అవినీతి సాక్షి ( పేరు మార్చబడింది ) పత్రికా పత్రులను దగ్ధం చేసి.., నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధితో ముందుకు పోతుంటే చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అవినీతి సాక్షిలో తప్పుడు రాతలు రాపిస్తున్నారని వారు ఆరోపించారు. పచ్చగా ఉన్న గ్రామాల్లో రాక్షస రాజకీయాలను



రెచ్చగొడుతూ.., పిన్నెల్లి సోదర్లు మారణకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు. తెర వెనుక పిన్నెల్లి సోదర్లు హత్యా రాజకీయాలను ప్రేరిపిస్తుంటే.. తెర ముందు వైసీపీ కరపత్రమైన అవినీతి సాక్షి.. మీడియా ముసుగులో అబద్ధాలను వండివార్చుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని వాపోయ్యారు. అధారాలు లేకుండా తప్పుడు కథనాలు రాస్తే.., జగన్ రెడ్డి మీడియాపై కేసులు నమోదు చేసి.., న్యాయ పోరాటం చేస్తామని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీసీ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

## -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :**

ఐక్యతే ఆయుధంగా ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ముందుకు సాగాలని, అందుకు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ లు అన్ని మద్దతుగా నిలుస్తాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య చెప్పారు. సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ కు గురై శుక్రవారం నాటికి 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున దీక్ష శిబిరం వద్దకు నల్ల బ్యాడ్జిలు ధరించి తరలివచ్చారు. ముందుగా అక్కడున్నా అంబేద్కర్ విగ్రహానికి యూనియన్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. దీక్షలను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు , కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. కృష్ణయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు, పాలక పార్టీలు కల్పిస్తున్న కొన్ని భ్రమలకు కార్మికులు లొంగిపోవద్దని హెచ్చరించారు. వేలంలో ఫ్యాక్టరీ ఆస్తులను రూ 10 కోట్ల 92 లక్షలకు కారు చౌకగా ఎన్నారైలు దక్కించుకున్నా రని తెలిపారు. కార్మికులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూముల్లోకి వెళ్లే హక్కు కొనుగోలు చేసిన వారికుంటుందని కోర్టులు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భూములు విలువ మార్కెట్లో రూ 320 కోట్ల రూపాయలు ఉంటుందని చెప్పారు. కార్మికులు అడుగుతున్నది కేవలం సుమారు రూ. 50 కోట్ల రూపాయలు మాత్రమేనని చెప్పారు. న్యాయమైన కార్మికులకు రావాల్సిన ఈ నష్టపరిహారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ భూముల విషయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల ముసుగులో కోట్ల రూపాయలు దోచుకోవటానికి తెర తీశారని విమర్శించారు. ఈ వర్గాలే కార్మికులకు అన్యాయం చేయ తలపెట్టాయని ధ్వజ మెత్తారు . కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. 32 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కోర్టులు కార్మికులకు అనుకూలంగా తీర్పులు వెలువరించినా ఇప్పటివరకు అమలకు నోచుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి, కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను తెచ్చే పనిలో పాలక పార్టీలు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమిలో భాగస్వా మిగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు దీనికి సమాధానం చెప్పా లని కోరారు. కార్పొరేట్ నాయ కులు రాజకీయ నాయకులుగా అవతారం ఎత్తటంతో, వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం టెక్స్టైల్ పరిశ్రమలన్నీ మూతపడుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం రాష్ట్ర నాయకులు ఆంద్రా మాల్యాద్రి మాట్లాడుతూ ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాటానికి పూర్తి అండదండలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్మికు లకు మద్దతుగా కెవిపిఎస్ తదితర ప్రజాసంఘాలను కూడగడతామని చెప్పారు. సీపీఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడుతూ దీక్షలు కొనసాగిస్తున్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను అభినందించారు. కార్మికులు పట్టు వదలకుండా గతంలో సాగించిన పోరాటాలను వివరించారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 32 ఏళ్ల క్రితం యాజమాన్యం కావాలనే అక్రమ లాకౌట్ కంపెనీని గురి చేసిందని దుయ్యబట్టారు. ఏ ఐ టి యు సి నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో ఉన్నతంగా బతికిన కార్మికులు, ఫ్యాక్టరీ మూతతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా దీక్షలు కొనసాగిస్తున్న మహిళా కార్మిక లను అభినందించారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప స్ఫూర్తితో పోరాడి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి తాము మంత్రి లోకేష్ నివాసానికి వెళ్తే, దుర్భాషలాడి బయట గెంటేస్తామని వార్నింగ్ ఇచ్చారని చెప్పారు. వైయస్సార్ టి యు నాయకులు ఆర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్మికులు చేసే పోరాటాలు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. శుక్రవారం దీక్షలో వై రమాదేవి, ఎస్ కే ఏమాంబి, జి మరియమ్మ, శివకుమారి, చారమ్మ, టి దుర్గ భవాని, కే మోహన్ రావు కూర్చున్నారు. ఈ కార్యక్రమం లో బి సూర్యప్రకాష్ రావు, వై సాంబశివరావు, సుభాని, ఆసిఫ్, డి నాగేశ్వరరావు, ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరరావు, బి అంకయ్య, ఎన్ దుర్గారావు, కే మేరీ పెద్ద ఎత్తున కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్‌కు మరమ్మతులు చేపట్టాలి

## -రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

గుంటూరు ఛానల్ పట్ల దశాబ్దాల కాలంగా పాలకులు, అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని దీని వలన రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి విమర్శించారు. రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు సంయుక్తంగా శుక్రవారం మధ్యాహ్నం చినకాకాని లోని గుంటూరు ఛానల్ వంతెన, కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ, 1966లో గుంటూరు ఛానల్ కాలువను నిర్మించారని తెలిపారు. విజయవాడ నుంచి పొన్నూరు, ప్రత్తిపాడు, మంగళగిరి నియోజకవర్గాలలో సుమారు 47 కిలోమీటర్ల వైశాల్యంలో ఇది విస్తరించి ఉందని తెలిపారు. 30 గ్రామాల ప్రజలకు తాగునీరు, 30 వేల ఎకరాలకు సాగునీరు ఈ గుంటూరు ఛానల్ ద్వారా అందిస్తున్నారని అన్నారు. అటువంటి ప్రాధాన్యత గల గుంటూరు ఛానల్ నిర్లక్ష్యపు నీడలో కూరుకు పోయిందని విమర్శించారు. నేటికీ కాలువకు మరమ్మతులు చేయలేదని అన్నారు. గత ఏడాది ఆగస్టులో వచ్చిన తుఫాను కారణంగా 40 చోట్ల గండ్లు పడ్డాయని అన్నారు. దీని అభివృద్ధికి గతంలో రూ.1 కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని అయితే 60 లక్షల రూపాయలు పనులు కూడా జరగలేదని అన్నారు. జూన్ నెల వచ్చేసిందని రాబోయే ఖరీఫ్ సీజన్ లో వర్షాలు పడితే ఇటుగా ప్రయాణించే పరిస్థితి కూడా ఉండదని పేర్కొన్నారు. గుంటూరు, మానస సరోవరం, మంగళగిరి డ్రైనేజీ నీరు ఈ కాలువలో కలుస్తుందని పేర్కొన్నారు. తెల్లవాగు కూడా శిధిలావస్థకు చేరిందని అన్నారు. గుంటూరు ఛానల్ కాల్వ పై ఉన్న వంతెన శిధిలావస్థకు చేరిందని కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన నారా లోకేష్ కాలువను పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీ మేరకు లోకేష్ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మరి కొద్ది రోజుల్లో వర్షాకాలం, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతోందని గుర్తు చేశారు. గుంటూరు ఛానల్ కాలువ పరిధిలో 25 గ్రామాలు ఉన్నాయని ఛానల్ క్రింద వేలాది ఎకరాలు సాగులో ఉందని తెలిపారు. గతంలో భారీ వర్షాల వలన కట్టలు తెగిపోయి బలహీనపడ్డాయని విమర్శించారు. అండర్ డ్రైనేజ్ వద్ద కట్టలపై ఉన్న గోడలు పడిపోయాయని రైతులు నడవాలంటే భయపడే పరిస్థితి నెలకొందని విమర్శించారు. గోడలు పడిపోయి చాలాచోట్ల కాలువ కట్ట కోసుకుపోయిందని అన్నారు. వర్షాలు ప్రారంభం అయితే కనీసం ఇటువైపు వెళ్లే పరిస్థితి కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు దీనిపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటు కాడను తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీటి సంఘాల అధ్యక్షులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని నిర్లక్ష్యాన్ని వీడాలని అధికారులు కూడా స్పందించి గుంటూరు ఛానల్ మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా గుంటూరు ఛానల్ నందు తూటాకు,గుర్రపు డెక్క పెరిగిపోతూ వస్తోందని అయినప్పటికీ ఇంతవరకు సరైన పరిష్కార చర్యలు చేపట్టలేదని విమర్శించారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా కట్టలు తెగిపోయాయని అన్నారు. తక్షణమే త్వరితగతిన గుంటూరు ఛానల్ మరమ్మత్తు పనులను చేపట్టాలని, చినకాకానిలో కాల్వ పై వంతెనను పునర్నిర్మించాలని లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకులు సుంకర సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్నారై వైద్యశాల నుంచి వచ్చే మురుగు మొత్తం గుంటూరు ఛానల్ నందు కలుస్తుందని అన్నారు. అధికారులు ఈ ఛానల్ ను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

రైతు పేరుకే వెన్నెముక అని చివరకు ఆ రైతును ముక్కలా భావించి పక్కన పెడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి తక్షణమే గుంటూరు ఛానల్ కు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు సంఘం జూట్రూ శంకర్రావు, పొన్నెకంటి రాధాకృష్ణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3లోగా పాత్రికేయుల జాబితా అందజేయాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఎడిటర్లు, బ్యూరో చీఫ్ లు, స్టాఫ్ రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగించినట్లు సమాచార శాఖ గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శుక్రవారం తెలిపారు. 2025 మే 31 వ తేదీతో ముగియనున్న అక్రిడిటేషన్ల కాల పరిమితిని 2025 జూన్ 1 నుండి 31 ఆగస్టు 2025 వరకు పొడిగించినట్లు చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు ఉత్తర్వులు జారీ చేశారు.. కావున గతంలో గుంటూరు జిల్లాలో అక్రిడిటేషన్లు పొంది ఆయా మీడియా సంస్థల్లో ప్రస్తుతం పని చేస్తున్న పాత్రికేయుల పేర్లతో కూడిన తాజా జాబితాను మీడియా సంస్థలు తేది.03-06-2025 ( మంగళవారం ) సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, గుంటూరు కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆ జాబితాను కలెక్టర్, ఛైర్మన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ, గుంటూరు వారి ఆమోదంతో రీజినల్ మేనేజర్, ప్రజా రవాణా, గుంటూరు వారికి బస్సు పాసుల పొడిగింపుకు, అక్రిడిటేషన్ కార్డులపై స్టిక్కర్లు అంటించడానికి చర్యలు తీసుకోబడతాయని చెప్పారు.

## ఏపీ డీఎస్సీకి సంబంధించి కౌంట్ డౌన్ మొదలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీ డీఎస్సీకి సంబంధించి కౌంట్ డౌన్ మొదలైంది. షెడ్యూలు ప్రకారం రేపటి నుంచి (శుక్రవారం) అభ్యర్థులకు హాల్‌టికెట్లు అందుబాటు లోకి రానున్నాయి. పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూలును ఈ రోజు ప్రకటిస్తారని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఏపీలో 16347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఏపీ మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి షెడ్యూలు ప్రకారం ముందుకుసాగుతున్నారు. ఈ మేరకు మాక్?టెస్టులను అప్‌డేట్ చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏపీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహిం చనున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల చేస్తారు. ఆ తర్వాత 7 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత ఫైనల్ కీ విడుదల చేస్తారు. ఫైనల్ కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేస్తారు. పరీక్ష వాయిదా వేయాలంటూ కొందరు డీఎస్సీ అభ్యర్థులు డిమాండ్?చేస్తున్నారు. సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. ఏపీ మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్ యథా విధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు సైతం గత వారంలో స్పష్టం చేసింది. దీంతో పరీక్షల వాయిదా దాదాపు లేనట్లేనని స్పష్టమవుతోంది.

# మహానాడులో అభివృద్ధికి శాసనం లిఖించారు

- ఆరు శాసనాల ద్వారా రాష్ట్ర ప్రగతికి బాటలు
- మహానాడు చరిత్రలోనే సువర్ణ లికితం
- కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నిన్నటికి రేపటికి వారధిగా మహానాడు నిలిచిందని, దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ప్రజా మార్పునకు అనుగుణంగా పని చేస్తోందని తెలిపారు. ఇలాంటి చారిత్రాత్మకమైన కార్యక్రమంలో ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతనత్తేజం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలే తెలుగుదేశం పార్టీ విధానాలుగా ప్రజాక్షేత్రంలో వెళుతున్నామన్నారు. యువకుల సమ్మేళనం సీనియర్ల సూచనలతో పార్టీ అజేయశక్తిగా ఎదిగిందన్నారు. మెడపై కత్తి పెట్టి జై జగన్ అనమంటే జై చంద్రబాబు అని నినదించిన చంద్రయ్య లాంటి కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు.ప్రధానంగా నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజా మార్పునకు శాసనం తీసుకొస్తే నేడు ఆరు శాసనాలు ద్వారా యువ నాయకులు నారా లోకేష్ అభివృద్ధికి శాసనం లిఖించేశారు.నసీర్ తెలిపారు. ఈ శాసనాల ద్వారా యువతకు గొప్ప భవిత రానుందని పేర్కొన్నారు. మహానాడుకు పోటెత్తిన పసుపు వర్ణాన్ని చూస్తే ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుట్టిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి తెలుగుదేశం క్యాడర్లో ఉత్సాహం నింపారని పేర్కొన్నారు సహకరిస్తే పాదయాత్ర లేకపోతే దండయాత్ర అంటూ పార్టీని ముందుకు నడిపించారని గుర్తు చేశారు ఇప్పుడు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నారని వివరించారు. ఇలాంటి నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి మరింత ముందుకి వెళుతుందని చెప్పారు. తెలుగుదేశం స్త్రీ శక్తిని ప్రోత్సహించడంలో ముందుందని ఆయన గుర్తు చేశారు. చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించారని తెలిపారు. కడపలో నిర్వహించిన మహానాడుకు గుంటూరు నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మహానాడు ఉత్సాహంతో గుంటూరు తూర్పు నియోజకవర్గం లో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.

## చీకటిలోనూ చూడగలిగే... ఐడ్రాప్స్‌ను డెవలప్ చేసిన పరిశోధకులు!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అచ్చం పగటిపూట మాదిరిగానే చిమ్మచీకటి ఆవహించినప్పుడు సైతం మన చుట్టూ ఉండే పరిసరాలు, వస్తువులు కనిపించేలా ఓ అద్భుతాన్ని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కాలిఫోర్నియాకు చెందిన బయోహాకర్స్ టీమ్, అలాగే సైన్స్ ఫర్ ది మాసెస అనే స్వతంత్ర పరిశోధకుల బృందంలోని నిపుణులు ఈ ఘనత సాధించారు. చిమ్మ చీకటిలోనూ చూడగలిగే ఐడ్రాప్స్‌ను వారు డెవలప్ చేశారు. చీకటిని ఛేదించే కంటి చుక్కలను డెవలప్ చేయడం కోసం పరిశోధకులు క్లోరిన్ ఈ 6 (సి ఈ6) అనే సమ్మేళనాన్ని ఉపయోగించారు. వాస్తవానికి ఇది లోతైన సముద్రాల్లోని చేపలలో, వాటి కంటిచూపునకు దోహదపడే ఒక రసాయనం. దీని కారణంగా అవి చీకటిలోనూ నీటిలో తిరుగుతూ అన్నీ చూడగలవు. అయితే ఈ సమ్మేళనాన్ని ఇన్సులిన్, అలాగే సెలైన్‌తో కలిసి కంటిలో వేయడం వల్ల తాత్కాలికంగా రాత్రిపూట సైతం చూపును మెరుగు పరిచే ఒక ద్రావణాన్ని పరిశోధకులు సృష్టించారు. పరిశోధనలో భాగంగా సరికొత్త ఐడ్రాప్‌ను సృష్టించిన పరిశోధకులు వాటిని రెండు చుక్కలు వేసుకున్నప్పుడు చిమ్మచీకటిలో సైతం164 అడుగుల దూరం వరకు 100% కచ్చితత్వంతో చూడగలిగినట్లు పేర్కొన్నారు. పైగా 20 రోజుల వరకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఏర్పడలేదట. అయితే ఆ డ్రాప్స్ పనితీరు సమయాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు 33% వరకే పనిచేసినట్లు తెలిపారు. అంటే రాత్రి నుంచి తెల్లవారు జాము వరకే ఈ ఐడ్రాప్ ప్రభావం ఉంటోందని గుర్తించిన పరిశోధకులు, నిరంతర పనిచేసేలా మరిన్ని పరిశోధనలపై దృష్టి సారించారు. ఇప్పటికిప్పుడైతే ఈ ఐడ్రాప్స్ వినియోగించేందుకు అందుబాటులో లేవు. కానీ భవిష్యత్తులో మరిన్ని పరిశోధనల తర్వాత వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్: 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి. సెల్: 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్: 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి. సెల్: 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
ఆళ్ల వీరభద్రరావు(భద్రం) – గుంటూరు జిల్లా క్రైం రిపోర్టర్. సెల్: 9848411984
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్. సెల్: 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్: 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్: 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్. సెల్: 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు. సెల్: 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్: 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్: 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్: 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి. సెల్: 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్. సెల్: 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్. సెల్: 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్. సెల్: 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్. సెల్: 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు. సెల్: 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్. సెల్: 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్. సెల్: 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్. సెల్: 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్. సెల్: 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్. సెల్: 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్. సెల్: 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్. సెల్: 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్. సెల్: 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్. సెల్: 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్. సెల్: 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్. సెల్: 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్. సెల్: 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్. సెల్: 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్. సెల్: 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్. సెల్: 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్. సెల్: 7396234032
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్. సెల్: 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.